# బైబిలుకు అపకీర్తి తెచ్చుటకు జరుగుచున్న యుద్ధము- కార్యక్రమము 2.

నేడు ద జాన్ ఆంకర్ బర్గ్ షో కార్యక్రమంలో బైబిలు యొక్క తర్జుమా కశ్చితమైన రీతిలో జరగలేదని వాదించే వారి వాదన ఎంత సరైనదని చర్చించనున్నాము. సంవత్సరములు గడిచిన కొలది లేఖకులు వచనములను మార్చారు మరియు సంవత్సరములలో రచయితలు మొదట వ్రాసిన విషయాలు మార్చబడినాయనే వారి విషయమేమిటి? బైబిలులో తప్పులు ఉన్నావా? నేడు బైబిలుకు అపకీర్తి తెచ్చుటకు జరుగుచున్న యొద్ధములో మీరు తెలుసుకోనున్నారు. ఈ ద జాన్ ఆంకర్ బర్గర్ షో కార్యక్రమంలో మమ్ముని కలుసుకోండి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి స్వాగతం. నేటి ప్రశ్నేమంటే, నూతన నిబంధన మొదటి ప్రతులు మీకు లభించకుంటే, అపోస్తలుల నిజమైన మాటలు మీకెలా తెలుస్తాయి? నేటి తెలివిజను సమాజములో, నవలలో, పండితుల పుస్తకములలో ప్రస్తావించబడుతున్న ప్రశ్న ఇదే, మరియు ఆ ప్రశ్నకు జవాబు మీరు తెలుసుకోవాలని అనుకుంటున్నారు. మంచిది, మీకు జవాబు నివ్వగల వ్యక్తులు ఇక్కడ ఉన్నారు. అయ్యా, మీరిక్కడ ఉండుట మాకు నిజముగా సంతోషము.

మేము కార్యక్రమమును ప్రారంబిస్తూ బార్ట్ ఎహెర్మన్ గారి గొప్ప పుస్తకమైన " మిస్ కోటింగ్ జీసస్" దృశ్యాలను చూపించాము. మీరుతనితో పాఠశాలకు చదువుకొనుటకు వెళ్లారు, డాన్, మీరిద్దరూ స్నేహితులు. ఆయనను గురించి మీకు తెలుసా?

**డా. దానియేలు బి వల్లాస్:** అవును , అతనిని నేను ప్రిన్స్టన్ లో డాక్టరేటు మొదటి సంవత్సరము చదువుతున్నప్పుడు కలిసాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అతని గురించి చెప్పనివ్వండి మరియు అతను వ్రాసిన పుస్తకమైన "మిస్ కోటింగ్ జీసస్" గురించి చెప్పనివ్వండి.

**డా. దానియేలు బి వల్లాస్:** నేనెప్పుడూ బెర్ట్ ను అనుకూలమైన వ్యక్తిగానే, మంచివాడిగా, మాట్లాడటానికి ఆనందమును కలిగించు వానిగానే గమనించాను. కాని ప్రిన్స్టన్ లో అతడు నివసించిన సమయమునుండి

అతడు చాలా ఎడముకు వెళ్లినట్లుగా గమనిస్తున్నాను. అతడు మూడీ దగ్గర మొదలు పెట్టి అక్కడ నుండి వీటన్ కు వెళ్ళాడు, ప్రిన్స్టన్ లో తన అధ్యాపక పట్టాను తీసుకున్నాడు మరియు అక్కడనే డాక్టరేటును కూడా పూర్తిచేసాడు. మరియు అతని పుస్తకమైన "మిస్ కోటింగ్ జీసస్" తన హృదయమునకు అతి సమీప విషయమైన నూతన నిబంధనలోని వాక్యమునకు సంబంధించి అతడు ప్రస్తుతము ఎక్కడ ఉన్నాడని తెలియచేస్తున్నది. "మిస్ కోటింగ్ జీసస్" లో  ప్రాముఖ్యమైన విషయము ఏమంటే, మొదటి వ్రాసిన వ్రాతలలో ఏమున్నదో మనకు తెలియదు కాని మనము చెప్పగలిగినదేమంటే అనేకులు నేడు చెబుతున్నట్లుగా నేడున్న ప్రతులు పూర్తిగా సనాతనమైనవి కాదు అని మాత్రమె చెప్పగలము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును. నా ఉద్దేశము, ఆయన చెప్పిన వాటిని మాత్రమే ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మరియు మీ తరగతులలో, నా ఉద్దేశము, వాక్యముపైన విమర్శ జరుగుతున్న సమయములో ప్రజలు నిద్రపోతుండేవారని కాని ప్రతులు చరిత్రలో ఎలా వచ్చినవనే విషయాలను మాట్లాడినప్పుడు వారు నిద్రించేవారు కాదని చెప్పారు. మరియు చివరికి సంఘములోని సామాన్యులు ఎటువంటి ప్రశ్నలు అడుగుతున్నారు?

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, వారెలాంటి ప్రశ్నలు అడుగుతున్నారంటే "ఏదైతే మొదట వ్రాయబడినదో లేక దానికి సమీపముగా ఉన్నటువంటి బైబిలు మన దగ్గర ఉన్నదని  నిజముగా మనకు తెలుసా?" "ఈ వ్యత్యాసాల వలననే అనేక సిద్ధాంత వ్యత్యాసాలు తలెత్తబడినవా?" ఇలాంటివి అడుగుతున్నారు. మీకు తెలుసా, బార్ట్ గారి విషయము కొత్తదేమీ కాదు. క్రైగ్ ఇవాన్ గారి పుస్తకం "ఫేబ్రికేటింగ్ జీసస్" లోని మొదటి అధ్యాయములో - యేసును గురించిన గొప్ప పుస్తకమది- యేసును గురించి మరియు క్రైస్తవ విశ్వాసములకు వ్యతిరేకముగా వ్రాసిన అనేక వ్యక్తుల యొక్క స్వీయచరిత్రలను వ్రాసాడు.  అయితే అటువంటి వారిలో అనేకులు బైబిలును విశ్వసించే మరియు క్రైస్తవ విశ్వాసుల ఇంటికి చెందినట్లుగా చెబుతున్నాడు. ఆయన వ్రాసిన స్వీయచరిత్రలను మీరు గమనిస్తే మౌలిక మనేది కచ్చితముగా పాటించాలనే సిద్ధాంతము వలె అనిపిస్తుంది, లేఖనము ఎలా పనిచేస్తుందనే విషయములో ప్రత్యేకమైన విధానమున్నది, మరియు దానిలో ఏ ఒక్కదానిసైనా పాటించకుంటే, మీ విధానము మారినట్లుగా చెల్లా చెదురై నట్లుగా కాదు. అనగా ప్రతిమ యొక్క ఒక వైపునుండి త్వర త్వరగా మరొక వైపునకు చేరుకొనుట. మీరు ఇప్పటివరకు సంపాదించిన అనుభవాన్ని పూర్తిగా మార్చివేసి మీరు అనుభవించిన వాటిని యెవ్వరునూ అనుభవించకుండు నట్లుగా చెయ్యాలంటే అది చాలా భారమైనది. బార్ట్ గారి కథలో ఇది ఒక విషయమను కుంటున్నాను. నేటి తరానికి చెందిన విశ్వవిద్యాలపు పర్యావరణములో ఉపాధ్యాయులుగా మిగిలిపోయిన రచయితల పుస్తకములలో  దీనిని కనుగుంటాము. కనుక కొంతవరకు ఆలోచిస్తే ఈ ప్రశ్నలు

ముఖ్యమైనవే మరియు జవాబులు చెప్ప నర్హమైనవిగానే ఉన్నవి.  అది ఉదార వాదమును చూపిస్తున్నా; లేక అగౌరవ కరమైనదే అయిననూ, లేక మరేదైననూ సరే, మంచిది, ఇవి కేవలము చూపుటకు కాదు వివరించదగినవి. లేదు, కొన్ని విషయములలో ప్రత్యేకముగా గమనించవలసిన ప్రశ్నలుగా కనిపిస్తున్నవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. నా ఉద్దేశము, ఇక్కడ అనేక విధములైన ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నవి. ప్రాథమిక ప్రతుల విషయము నుండే ప్రారంబిద్దాము. బార్ట్ గారు లేవనెత్తిన విమర్శలలో ఆయనకు అనిపించింది - ఆయన సూత్ర ప్రాయంగా అడుగుతున్నారా లేక ఆయన వీటిని సరిగా అర్ధము చేసుకున్నాడా మీరే చెప్పండి, సరే- అదేమిటంటే, మీకు తెలుసా, మనకు మొదటి ప్రతులు లేవు మరియు ఆ మొదటి ప్రతులను చూచివ్రాసిన ప్రతులు కూడా లేవు, మరియు ఆ చూచి వ్రాసిన ప్రతులను చూసి వ్రాసిన ప్రతులు కూడా లేవు. ఆయన దీనిసెలా చెబుతున్నాడంటే మనకు లభించిన ప్రతులు చరిత్రలో చాలా యేండ్ల తరువాతవిగా అంటున్నాడు. తరువాత ఆయన దానికి మరొక విషయాన్ని తగిలించుచూ ఆ ప్రతులలో కేవలము కొన్ని పదాలు మాత్రమే ఉన్నవంటున్నాడు, మరియు నూతన నిబంధన లోని ప్రతి పదమునకు సారూప్యమైన మూడు పదాలు ఉన్నవని అంటున్నాడు. కనుకనే ఆయననేది, "వొయిల! అపోస్తులులు చెప్పిన విషయాలు ఇవేనని ప్రపంచమునకు మీరెలా చెప్పగలరు?" తరువాత ఆయన వాటికీ కొన్ని ముగింపులను చెబుతున్నాడు, అవేమనగా, ఇది యేసు యొక్క చారిత్రక అంశములపై ప్రభావితము చూపిస్తుంది, మరియు ఇది క్రైస్తవ సిద్ధాంతములను ప్రభావితము చేస్తుంది. కనుక మొదటిగా అక్కడనుండి ప్రారంబిద్దాము, యేసు మరియు అపోస్తులుల కాలములకు చెందిన వ్రాత ప్రతులు మనకు అందుబాటులో ఉన్నావా?

**డా. దానియేలు బి వల్లాస్:** బార్ట్ గారు దాదాపు వంద సంవత్సరములకు సంబంధించిన వ్రాత ప్రతులు ఒక్కటియూ లేదన్న దృశ్యాన్ని కలిగిస్తున్నాడని చెప్పలని అనుకుంటాను. ఒక సమయములో ఆయన టివి లేక రేడియో కార్యక్రమములో దీనిని స్వయముగా చెప్పాడు. కాని ఇది అసలైన సమస్య కాదని అతనికి తెలుసు, ఆయన మన వ్రాత ప్రతులను చూసివ్రాసిన ప్రతులు వాటి ప్రతులు వాటి ప్రతులు లేవని ఆయన గట్టిగా చెప్పగలడని నేననుకోను. మనము మొదటి వ్రాత ప్రతులుగా చెబుతున్న వాటికి ముందు ఎన్ని తరములు వ్యత్యాసమున్నదో నాకు తెలియదు. కాని ఒకటి మాత్రం మనకు తెలుసు. మనకు రెండవ శతాబ్దముకు చెందిన వ్రాత ప్రతులు 10 నుండి 15 ఉన్నవి, అవన్నియూ ఖండములుగా, పపైరసు కాగితములపై ఉన్నవి కాని అవన్నియూ నూతన నిబంధనకు చెందినవే. వాటన్నిటిలో గ్రీసియో రోమను వ్రాతలకు చెందిన విషయాలు ఎంతమాత్రమూ లేవు. మరే పురాతన గ్రీకు రోమను వ్రాతలకు చెందిన ఏ ప్రతులు కూడా దశాబ్దములుగా మొదటి ప్రతులు భద్రము చేయబడలేదు. అయిననూ ప్రజలు నూతన

నిబంధన ప్రప్రథమ ప్రతులలో ఏమి వ్రాయబడినదో మాకు తెలియదు అంటున్నారు. నూతన నిబంధన విషయములో ఇది నిజమే అయితే, మిగిలిన పురాతన వ్రాతల విషయములో ఇది నూరు శాతము నిజమే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును, మీరు వీటిని ఆధారము చేసుకుని నూతన నిబంధన వ్రాతలను ప్రక్కన పెట్టివేస్తే మీరు ఆ నాటి చరిత్రను, పురాతన కాలమును మరియు పురాతన కాలపు చరిత్రను కోల్పోయినట్లే.

**డా. దానియేలు బి వల్లాస్:** మొదటి వ్రాత ప్రతుల విషయానికొస్తే కశ్చితముగా ఇదే జరుగుతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. మంచిది, ఈ సాక్ష్యములను గురించి మరియు ఇదెంత సమర్ధవంతమైనదో చెప్పండి.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, వ్రాత ప్రతుల ప్రతులను గురించిన ప్రశ్నకు సాధ్యమైతే నన్ను జవాబు చెప్పనివండి. నా ఉద్దేశములో బార్ట్ ఇక్కడ చెప్పడానికి ప్రయత్నిస్తున్న ఊహాగానము, మనందరికీ బాగా తెలిసిన ఊహాగానమే అనుకుంటున్నాను. ఇది మనము చిన్నతనములో ఆడిన ఫోను ఆట వంటిది. ఆ ఫోను ఆట ఏమిటంటే మీరు ఒకరి చెవిలో ఒక మాట చెప్పి అది 9 నుండి 10 మంది ఒకరి నుండి ఒకరికి అందించుకుంటూ చివరికి మీదగ్గరకు వచ్చిన తరువాత చెప్పిన విషయాన్ని విని అందరూ నవ్వుతారు. ఈ ఆటలో ముఖ్యాంశమేమంటే చెప్పిన ఒక విషయము చివరకు ఎలా మారిపోతుందో చూడటమే. కనుక ఇది ప్రారంభించడానికి తగిన పొందికైన సమాచారం కాదు. ఈ విషయముకు చేరుకునేంత వరకు అవసరమైన మొదటి ప్రతుల ప్రతుల ప్రతుల ప్రతులు లేవనే ఆలోచన కలుగుతున్నది. అయితే ఒకే వరుసలో ఉన్నవారికి సమాచారం అందచేయబడినదనే ఆలోచనకూడా కలుగుతున్నది.....

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇది ఫోన్ ఆటలాంటిది.

**డా. దానియేలు బి వల్లాస్:** ఇది ఫోను ఆటవంటిది. కాని ఈ పద్ధతిని ఉపయోగించుటలో అనేక సమస్యలు ఉన్నవి, ఎహెర్మన్ గారు దీనిని స్పష్టముగా లేక అవ్యక్తముగా ఉపయోగించారా. మొదటిగా, మనము వ్రాత ప్రతులను గురించి మాట్లాడుతున్నాము. మనము అదే సమయములో నున్న మాటల ద్వారా విషయమును వ్యాప్తిచేయు విషయాలను చర్చించుటలేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరొక మాటలో, మీరెవరినైనా అడిగితే, వినండి, దానిని మాటలతో వ్యాప్తిచేయుటను గురించి కాక, ఆ సమాచారమును వ్రాసి నాకు అందించండి అని మీరు నన్ను అడుగుతున్నారా.

**డా. దానియేలు బి వల్లాస్:** కచ్చితంగా. మీ చేతులకు వ్రాయబడిన యోహాను సువార్త ఇవ్వబడినది, మరియు మీ ప్రక్కనున్న వ్యక్తి దానిని తిరిగి వ్రాయాలి, ఈ మాటలను వింటున్న వ్యక్తి మార్చి చెప్పినంతగా అతడు వాటిని మార్చి వ్రాస్తాడని అనుకుంటున్నారా? ఇది జరగడానికి సాధ్యము కాదు. రెండవదిగా, అనేక వరుసలలో ఉన్నవారికి సమాచారం అందచేయబడుతుంది. మొదటి వ్యక్తే ప్రతి వరుసలోకి వెళ్లి చెప్పుట కాదు. ఇప్పుడు మూడు లేక నాలుగు వరుసలలో వ్రాయటం జరుగుతున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఎందుకంటే యోహాను సువార్త మూడు, నాలుగు, ఐదు, ఆరు సార్లు ఒకే మొదటి ప్రతుల నుండి సామ్రాజ్యములోని వివిధ ప్రాంతములకు అందచేయుటకు వ్రాయబడినది అనుకుందాము.

**డా. దానియేలు బి వల్లాస్:** కచ్చితంగా. కనుక మొదటి ప్రతుల నుండి ఇలా అందచేయుటలో కొన్ని నూతన వాక్యముల చేరిక ఏర్పడుతుంది. ఇప్పుడు, మీరు ఆ వరుసలలో చివరి వ్యక్తులందరు వ్రాసిన వాక్యములను మీరు ఒకదానితో ఒకటి పరిశీలించి చూస్తే, ఆ మొదటి ప్రతులకు వాటికి చాలా వ్యత్యాసమున్నట్లుగా అనిపిస్తుంది. కాని మూడవదిగా, మీరు గమనించ వలసినది కేవలము చివరి వ్యక్తులనే కాదు మధ్యలోని వారి వ్రాత ప్రతులను తీసుకుని పరిశీలిస్తే అవి మొదటి ప్రతులకు చాలా దగ్గరగా ఉన్నట్లుగా గమనిస్తారు. కనుక నేను ఈ వరుసలో మూడవ వ్యక్తిని, మరొక వరుసలో నాల్గవ వ్యక్తిని మరొక వరుసలో ఆరవ వ్యక్తిని చూడనున్నాను అంటే, 300 మందిలో వీరు మొదటి వ్రాతలకు చాలా, చాలా దగ్గరగా వ్రాయడాన్ని గమనిస్తాము. మనము వాటిని పోల్చి చూడగలుగుతాము. ఇలా చివరిగా, మొదటి వ్రాతలను ఒక్కసారి మాత్రమే కాక అనేక సార్లు చూచి వ్రాయడము జరిగినది. కనుక మరలా, ఇది కేవలము ఒక వరుసలో ఉన్నా వారికే వాక్యము చెప్పబడుట కాదు కాని అనేక వరుసలకు 10 నుండి 20 వరుసలలో వారు ఈ ప్రతులను చూచి వ్రాయుట జరుగుతుంది. మీరు ఈ వెలుగులో దీనిని చూస్తే, ఇది మనకేమి చెబుతుందంటే, ఓహ్, ఇది ఫోను ఆటకు చాలా భిన్నమైనది, మరియు "మిస్ కోటింగ్ జీసస్" అనే పుస్తకములో నేను చదివిన వాటికి పూర్తి భిన్నముగా ఉండి, ఇప్పుడు మనదగ్గర ఉన్నవి మొదటి ప్రతులలోని విషయాలనే చెబుతున్నవి అనిపిస్తుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. నా ఉద్దేశము, మీరు నిజముగా ప్రపంచములోని అన్ని స్థలములకు వెళ్లి అక్కడ వివిధ కాలములకు చెందిన ప్రతులను మీరు ఫోటోలు తీసారు. వాటిలో ఎంత తేడాలను మీరు గమనించారు మరియు ఎన్ని సారూప్యతలను మీరు గమనించారు?

**డా. దానియేలు బి వల్లాస్:** ఎహెర్మన్ మన మొదటి ప్రతులలో దాదాపు 400,000 రకముల తేడాలు ఉన్నవని చెప్పడము కచ్చితముగా నిజమని నా ఉద్దేశము. కాని వీటిలో ఆయన స్పష్టముగా వివరించలేక

పోయినది వీటిలో అధిక శాతము పూర్తిగా భిన్నమైనవిగా ఎలాగున ఉన్నవో చెప్పలేకపోయారు.వాటిలో 75 శాతము అచ్చు తప్పిదములు లేక అటువంటి వ్యర్థమైన విషయాలు. ఉదాహరణకు వాటిలో ఒకటి, 1 థెస్సలొనీకయులకు 2:7 ఇక్కడి వాక్యంలో ఒక పెద్ద సమస్య వచ్చింది అక్కడ పౌలు మీమధ్య మేము " సాధువులముగా" ఉన్నామని లేక మేము చిన్న పిల్లలవలె ఉన్నామని అంటున్నాడు. గ్రీకులో సాధువు మరియు చిన్న పిల్లలు అనే మాటల మధ్య తేడా చిన్న అక్షరము. ఇది అయితే ఫియోయి లేక న్ఫియోయి. మంచిది, ఒక ప్రతిలో మేము హిప్పోయి అయ్యాము అని ఉన్నది, అనగా, మీమధ్య మేము గుర్రాలము అయ్యాము. మంచిది, దీనినే మీరు వ్యర్థమైన వ్యత్యాసము అంటారు. ఇది అధికారికమైనదని యెవ్వరునూ అనుకోరు. ఇది కూడా వ్రాతలో వ్యత్యాసంగా పరిగణించ బడుతుంది. ఇది వ్రాసిన వ్యక్తి ఎక్కువ కొకైను తీసుకొనుట వలన తానేమి చేస్తున్నాడో తెలుసుకోనకుండుట వలన ఇది జరిగింది. కాని నిజమేమంటే, ఈ తప్పిదములన్ని వ్యర్థమైనవిగా లేక వ్రాత తప్పిదములుగా పరిగణించ బడవు. ఇలా 75 శాతం తప్పిదాలు అయితే వ్యర్థమైనవిగా లేక కేవలము అచ్చు తప్పిదములుగా చెప్పబడును. వీటన్నిటిలో ఎక్కువగా జరిగే తప్పిదమును మూవబుల్ న్యూ అంటారు . ఇది కేవలము ఆక పదము చివరను ఉంచే N అక్షరము వంటిది, ఆంగ్ల భాషలోని ఇండెఫినెట్ ఆర్టికలుగా పిలువబడే a లేక an, a యాపిలు లేక an యాపిలు వంటి తేడా. ఒక ఇండెఫినెట్ ఆర్టికలు చివరను N చేర్చుటతో అంత పెద్ద సమస్యేమీ రాదు, ఇది ఆ వ్యక్తికి వ్యాకరణము ఎంత వరకు తెలుసు నని మాత్రమే చెబుతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరియు 400,000 పాదాల గురించి ఎందుకు మాట్లాడుతున్నామో ప్రజలకు వివరించుట మంచిదనుకుంటున్నాను, అదెందు మీకు అంత ముఖ్యమైన విషయము కాదు. అదేమిటంటే మీరు మొదట పోల్చి చూచుట ప్రారంభించుటకు మొదలు పెట్టినప్పుడు ఎంచుకున్న వ్రాత ప్రతులు మొత్తము దాదాపు 30,000 వ్రాత ప్రతులుగా ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును, కచ్చితంగా. మరియు నూతన నిబంధన వ్యాకరణ విమర్శగా పిలుస్తున్న విషయాలు ఐశ్వర్యమునకు ఇబ్బంది కరమైనదని నా వాదన. పురాతన కాలపు పండితులలో ఎవరైనా మనదగ్గర ఉన్న వ్రాత ప్రతులను మొదటివిగా మార్చడానికి తన పై పన్నును లేక తన కుడి చేతిని ఇచ్చివేయడానికి సిద్ధపడును. మీరు కేవలము గ్రీకు వ్రాత ప్రతులనే గమనిస్తే, మనకు తెలిసినంత వరకు గత వారము వరకు 5,752 తప్పులున్నవి, ఇవి ఇంకనూ అలానే ఉన్నవి. 5,752. వాటిని సామాన్య గ్రీకు-రోమను రచయితల రచనలతో పరిశీలిస్తే, 20 కి తగ్గకుండా ఉన్న ప్రతులతో మనము పోల్చి చూస్తున్నాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నేను కటుల్లాస్ పాఠశాలలో ఉన్నప్పుడు అనుకుంటాను, వారికక్కడ రెండు ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును. వారు పోల్చిచూస్తున్న విషయాలలో ఇవి చాలా తక్కువ.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. ఇక్కడి… విషయమేమంటే, ఇది నా పాఠశాలలో ఒక తరగతులా ఉన్నది. అక్కడ A విద్యార్థులు, B విద్యార్థులు, C విద్యార్థులు మరియు నా స్నేహితులు ఉన్నారు, సరేనా? వారు మనకొరకు గెట్టిస్ బర్గ్ చిరునామాను చూచి వ్రాయాలి అనుకుందాము, సరేనా? మీదగ్గర ఒక కాగితమే ఉంది మరియు మీరందరూ దానిని చూసి వ్రాసారు. మంచిది, A విద్యార్థులు కచ్చితముగా వ్రాసారు అంటే కామాలు పులుస్టాపులు అన్నిటిని పాటించి వ్రాసారు, సరేనా? వారి తరువాత B విద్యార్థులు వారికి అంత దూరముగా ఏమీ లేరు. వారి తరువాత ఇక C విద్యార్థులు మరియు వారి తరువాత D విద్యార్థులు, ఇవి చూడటానికి ఆసక్తికరంగా ఉన్నవి. కాని మీరు వీటన్నిటినీ కలిపి చూస్తూ మధ్యలోనున్న రెండిటినీ ప్రక్కన పెట్టివేసి A విద్యార్థుల మరియు C విద్యార్థులవే గమనిస్తే మీరు అర్థము చేసుకోవడము కష్టమౌతుంది. కాని మీదగ్గర 50 మంది పిల్లలుంటే, ఎంత ఎక్కువ అయితే అంత సులువవుతుంది. మరొక మాటలో మీదగ్గర ఎన్ని ప్రతులు ఉంటె మీకు పోల్చుటకు అంత సులువవుతుంది, మరియు ప్రతి ఒక్కరు ఒకే పాదములో, ఒకే స్థలములో, ఒకే అక్షరమును తప్పుగా వ్రాయరు కదా? మీరు 5,000 మించిన గ్రీకు వ్రాత ప్రతులను పరిశీలించి వాటన్నిటినీ కలిపితే, ఏమౌతుంది?

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, తరువాత లాటిను వ్రాత ప్రతుల విషయము, మనయొద్ద 10,000 మించిన ప్రతులు అందుబాటులో ఉన్నవి, గ్రీకు వ్రాత ప్రతులకు దాదాపు రెండింతల ప్రతులు అందుబాటులో కలవు. వాటి తరువాత మీ దగ్గర కోప్టికు మరియు సిరియా ప్రతులు కలవు. అయితే కోప్టికు మరియు సిరియాకు చెందిన ప్రతులు ఎన్ని కలవో మనకు తెలియదు, కాని అవి కచ్చితముగా వేలల్లోనే ఉండి యుండవచ్చు. మరియు జార్జియనువి, ఆర్మేనియనువి, పాత సంఘ స్లావోనికివి ప్రతులు కలవు. ఎవ్వరికీ తెలియని, ఎవ్వరూ వినని నేడు కేవలము ఇద్దరికి మాత్రమే తెలిసిన భాషలలోను ప్రతులున్నవి, ఇది పరిస్థితి. కాని అన్నిటిని కలిపితే మనము పరిశీలిస్తున్నవి ప్రత్యేక్ష సాక్షుల యొద్దనుండి గ్రీకు వ్రాత ప్రతుల వరకు గమనిస్తే దాదాపు 20,000 నుండి 30,000 వ్రాత ప్రతులు అందుబాటులో ఉన్నవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. ఇప్పుడు మరొక విషయమేమంటే, నేను తప్పు చెబితే సరిచేయండి, మీ యొద్ద సంఘ ఫాదరులకు సంబంధించిన మిలియనుల మాటలు ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** నూతన నిబంధనకు చెందిన మిలియనుకు మించిన మాటలు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, ఈ సంఖ్యలన్నిటినీ ఒకచోటనే ఉంచితే. అక్కడ ఒక మిలియను ఉన్నవి, మరియు ఇక్కడ దాదాపు 138,000 పదాలు 30,000 సమయాలలో ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** కశ్చితముగా కాదు, ఎందుకంటే ఆ ప్రతులలో దేనిలోనూ నూతన నిబంధన పూర్తిగా లేదు. వాటిలో అధికశాతము ఎంపిక చేయబడినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కాని ఇవి మనము మాట్లాడుతున్నదేమనే ఆలోచనను కలుగచేస్తుంది, ఎందుకంటే ఇక్కడ మనము కేవలము సంఖ్యలనే చెబుతున్నాము. కాని మీదగ్గర టన్నులకొలది పదాలు కలవు. ఆ సంఖ్య ఎంతనో నాకు తెలియదు కాని అది పెద్ద సంఖ్య.

**డా. డారెల్ బోక్:** వాటిలో ఎక్కువ శాతము నేను చెప్పినట్లుగా పోలిక వంటివి. అవేలాంటి వంటే నాదగ్గర నుండి మీకు ఈమెయిలు వస్తే మరియు పోలిక లేనటువంటి మరొకటి మీకు వస్తే, దానర్థము నేను దానిని పంపలేదు.

**డా. దానియేలు బి వల్లాస్:** వీటిని మనము పోలినవని అనలేము వాటిని మనము హాండోస్ అంటాము.

**డా. డారెల్ బోక్:** అది నిజమే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, విషయమేమంటే, వీటన్నిటిలోనూ పత్రికలో ఏదైనా ఒక తప్పిదముంటే అది ప్రతుల మార్పిడి.

**డా. దానియేలు బి వల్లాస్:** దాని మార్పుగా లెక్కిస్తారు. ప్రతి అక్షరము యొక్క తప్పిదము మార్పిడిగానే పరిగణించబడుతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కనుక ఆ సంఖ్య అంతటి లోని 400,000 నుండి, అది దాదాపుగా మూడు బిలియనులకు మించినది, నా ఉద్దేశము, ప్రారంభించడానికి కొద్ది లెక్క మాత్రమే. వాటన్నిటిలో 75 శాతం వరకు అయితే అవి అక్షరాలు తప్పుగా వ్రాయుట వంటి తప్పిదాలు.

**డా. డారెల్ బోక్:** చదువుతున్న వారెవరైనా దానిని చూచినప్పుడు, అనేక విషయాలలో ఏమి జరుగుతున్నది వెంటనే అర్థము చేసుకోగలగాలి, దానిని సరిచేయగలగాలి.

**డా. దానియేలు బి వల్లాస్:** కశ్చితంగా. ఇది దాదాపుగా మనము రోజు వార్తా పత్రికలను చదివినప్పుడు మరియు క్రీడా విషయాలలో అక్కడ స్కోరు బోర్డును చూచి "ఆ రెండు టీముల మధ్య స్కోరును తారు మారు చేసినట్లుగా ఉన్నారని" చెప్పినట్లుగా ఉంటుంది. మీకు తెలుసా, ఈ విషయాలను చదువుతున్నప్పుడు అప్పటికప్పుడే మార్చే అలవాటు మనకు సహజముగానే వస్తుంటుంది. మంచిది, ఎక్కువ శాతము అక్షర దోషములు ఇలా చిన్న చిన్న తప్పిదాలే. కాని రెండవ విషయము అంత ముఖ్యమైనది కాదు; ఇది మార్పిడికి సంబంధించినది లేక పర్యాయ పాదములను ఉపయోగించుటకు సంబంధించినది. ....

**డా. డారెల్ బోక్:** మరొక మాటలో, పదముల కూర్పు.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును. పర్యాయపదాలను గురించి ఆలోచిస్తే, యోహాను 4:1 గురించి ఆలోచిస్తే అక్కడ "ప్రభువు" అని లేక "యేసు" అని వ్రాయబడి యుండుటను గమనిస్తాము. వీటిలో ఇక్కడ సరైనదని పెద్ద వాగ్వాదము వ్యాకరణ విమర్శకుల మధ్య జరుగుతున్నది. కాని ప్రభువు లేక పేతురని వ్రాయబడలేదు, రెండు సార్లు ప్రభువు లేక యేసు అని ఉంది. ఇది ఒకే వ్యక్తిని చూపిస్తున్నది. అయిననూ ఇది కూడా ఉపకరణముతో కొలిచినప్పుడు వ్యాకరణ వ్యత్యాసముగా పరిగణించబడేంత ముఖ్యమైనది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది ఆగండి. మనము విరామం తీసుకోనున్నాము, తిరిగి వచ్చినప్పుడు బార్ట్ ఎహెర్మన్ చెబుతున్న 400,000 ప్రతులలోని వ్యత్యాసములను 100 శాతముగా తీసుకుంటే వాటిలో 75 శాతం ఇప్పటికే చర్చించామనే విషయమును చెప్పనున్నాము. ఇప్పుడు మనము వాటిలో మిగిలిన వాటిని మాట్లాడుతున్నాము. మరియు ఇక్కడ ముఖ్యమైన విషయముకు మనము చేరుకోనున్నాము, మేము తిరిగి వచ్చినప్పుడు అది వివరించనున్నాము. కనుక చూస్తూనే ఉండండి.

********

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మేము తిరిగి వచ్చాము. మనము డా. డారెల్ బోక్ మరియు డా. దానియేలు బి. విల్లాస్ లతో నూతన నిబంధన వ్రాత ప్రతుల గురించి మాట్లాడుతున్నాము. అపోస్తలులు నిజముగా లేఖనములలో వ్రాసిన వాటినే కశ్చితముగా మనము నేడు చదువుతున్నామా?. తప్పులు సరిచెయుటకు చదువువారందరికీ తెలిసినట్లుగా జాగ్రత్తగా చూచి వ్రాయగల వారు సహితము తప్పులు చేస్తారు. కనుక మనము పూర్తి జ్ఞానముతో ఏది నిజముగా వ్రాయబడినది మరియు ఏది నిజముగా బైబిలు వాక్యముగా వ్రాయబడినది కశ్చితముగా చెప్పుటకు సాధ్యము కాదు అని జీసస్ సెమినరీ వారంటున్నారు. ఇప్పుడు, డాన్, ఈ రచనలన్నిటిలోనూ 400,000 వ్రాత ప్రతుల వ్యతాసాలు మరియు భిన్నత్వములు కనబడుచున్నవని వారంటున్నారు. మీదగ్గర 30,000 ప్రతులు ఉన్నవి మరియు వాటిలో 138,000 దానికి దగ్గరగా ప్రతి ప్రతిలోనూ పదాలు ఉన్నవంటున్నారు. మీరు వాటన్నిటినీ కలిపితే, వాటితో సంఘ ఫాదరులకు చెందిన మిలియనుల మాటలను చేర్చితే, మీకు కేవలము 400,000 తేడాలే కనిపించాయి. మరియు మీరు ప్రారంభించి... మరలా ఆ పట్టికను గమనిద్దాము. 400,000 వ్రాత ప్రతుల తప్పిదములను 100 శాతముగా పరిగణిస్తే వాటిలో మీరు కేవలము 75 శాతము తోనే ప్రారంభిస్తారా ఏమిటి?

**డా. దానియేలు బి వల్లాస్:** 75 శాతం అక్షర దోషములు లేక వ్యాకరణ దోషములు లేక అవసరము లేని తప్పులు. ఇక మిగిలిన రెండు 25 విషయాలు శాతముకు చెందినవి అవేమంటే మాటల పొందికలోని మార్పులు, ఎందుకంటే గ్రీకు భాషలో వాక్య అర్థము మార్చకుండా పాదములను అటు ఇటు మార్చవచ్చును.

మీరు "యేసు యోహానును ప్రేమిస్తున్నాడు" అని చెబితే మీరు దానికి బదులుగా "యోహానును ప్రేమిస్తున్నాడు యేసు" అని వ్రాయబడినట్లుగా ఉన్నది, కాని గ్రీకు తెలిసిన వారెవరైనా ఆ మాటలో కర్త యేసుని మరియు కర్మ యోహానని తెలుసుకుంటారు ఎందుకంటే ఆ పాదముల చివరలు వాటిని తెలియ చేస్తాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అర్థములో వ్యత్యాసము లేకున్ననూ, ప్రతి సారీ పదముల చేర్పులో మార్పు ఉన్నదని, ఇలా మార్పులు వ్రాయబడిన వని మీరు చెబుతున్నారు, అంటే "యేసు యోహానును ప్రేమిస్తున్నాడు" అనే మాటను గ్రీకులో ఎన్ని విధములుగా వ్రాయగలిగితే అన్ని రీతులుగా వ్రాయవచ్చు కాని ప్రతిదీ వ్యత్యాసముగానే పరిగణించబడుతుందా?

**డా. దానియేలు బి వల్లాస్:** రెండిటి మధ్య ఏవిధమైన అక్షర దోషములు లేకుండా "యేసు యోహానును ప్రేమిస్తున్నాడనే" మాటను దాదాపుగా 18 రకములుగా వ్రాయవచ్చు అంటున్నారు. అక్షర దోషమును లెక్కిస్తే వాటిలోని ఒక పేరు ఆధారముగా గమనిస్తే దానిని రెండింతలు అనగా ఆ సంఖ్యను 36 చేర్చుతున్నారు. మరియు తరువాత ఇంకా మిగిలిన చిన్న చిన్న విషయాలు తరువాత ప్రేమ అనే పదమును ఎలా వ్రాస్తున్నారనే విషయమును బట్టికూడా తేడాలు వస్తాయి. నా అంచనా ప్రకారము గ్రీకులో అర్థమును మార్చనవసరము లేకుండా 500 నుండి 1000 రకములుగా "యేసు యోహానును ప్రేమిస్తున్నాడనే" మాటను మీరు వ్రాయవచ్చు. ఇది ఆ మూడు పాదముల మాటలో మనము చేయగలుగునంతటి మార్పులు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అయితే మీదగ్గర 30,000 వ్రాత ప్రతులు ఉన్నవి.

**డా. దానియేలు బి వల్లాస్:** అవును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సరే. మరొక విషయమేమంటే.... నేను వెనక్కు వెళుతున్నాను, మరియు మీరిది ఇప్పటికే చెప్పియుండవచ్చు, కాని నిజమేమంటే, వారు పేరులకు ముందు తప్పకుండా డెఫినెట్ ఆర్టికలును ఉంచేవారు. అంటే ద జాన్, ద మరియ, ద ఫిలిప్పు, అన్నట్లుగా? నిజమేమంటే మీరు వాటిని తర్జుమా చేసినప్పుడు అది ఏవిధమైన మార్పును తీసుకురాలేదు. మనందరికీ జాన్, మరియ, ఫిలిప్పు గురించి మాట్లాడుతున్నామని తెలుసు, అవునా?

**డా. దానియేలు బి వల్లాస్:** అవును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, ఇంకా ఏమున్నవి?

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, తరువాతి అతిపెద్ద వర్గం ఏమిటంటే అర్ధవంతమైనవే కాని అంత అనుకూలము కానటువంటి పాఠ్య తప్పిదములకు సంబంధించినవి. ఇవి అనుకూలమైనవి కావని అనుటలో నా ఉద్దేశము ఇవి మొదటి వ్రాత ప్రతులకు చెందినవి కావు, ఎందుకంటే ఇవి 14 శతాబ్దపు వ్రాత ప్రతులలోను లేక 12 శతాబ్దపు వ్రాత ప్రతులలో లభిస్తున్నవి ఇవి  మొదటి ప్రతులకు చెందినవి అనుటకు ఏవిధమైన చారిత్రక ఆధారములు లేవు. ఇది చాలా పెద్ద సమూహము. కనుక అర్ధవంతమైన మరియు అనుకూలమైన తప్పిదములు చాలా తక్కువ కనిపిస్తున్నవి ఈ విధమైన పాఠ్య తప్పిదముల సమూహము కేవలము ఒక్క శాతమే కలవు. అంటే మనము ఏవిధమైన ప్రభావమును చూపలేని 400,000 పాఠ్య తప్పిదములలోని ఒక శాతముకంటే తక్కువ వాటిని ఇప్పుడు మనము చర్చిస్తున్నాము. ఇక్కడ ప్రశ్నేమిటంటే, అవి దేనిని ప్రభావితము చేస్తున్నవి?

**డా. డారెల్ బోక్:** అంటే మీరు వాటిలోని 99 శాతం వాక్యము మంచు వలే తెల్లగా ఉన్నదంటున్నారు, మాయొద్ద నున్నది 99.4% స్వచ్ఛమైనది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. మీరు అక్కడే ఆపేస్తే అది మంచిగానే ఉంటుంది కాని మనము మరింత లోతుగా వెళదాము. కాని వీక్షకులకు నన్నొక ఉదాహరణ చెప్పనివ్వండి. నేను చెప్పేది వినండి. నేను యోహాను 3:16 ను ఇలా చెప్పాననుకోండి, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." మీదగ్గర ఇదే పదముల వరుసతో వ్రాయబడిన 29,000 వ్రాత ప్రతులు ఉన్నావనుకుందాము, సరేనా? కాని మీదగ్గర మరికొన్ని 30,000 వరకు వ్రాత ప్రతులలో "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." అని ఉందనుకుందాము. సరే, మీదగ్గరున్న 29,000 ప్రతులలో 'కాగా' అనే పదము ఉన్నది కాని మిగిలిన ప్రతులలో ఆ పదము విడిచిపేయ బడినది, సరేనా? ఇప్పుడు ఒక పాఠ్య విమర్శకునిగా మీరు ఇక్కడ ఏమి జరిగి యుంటుందని అనుకుంటారో చెప్పండి, ఒక సారి? 29,000 ప్రతులలో ఆ పదము ఉన్నది కనుక ఇది అక్కడ ఉండవలసినదే అంటారు. అది అక్కడ లేకున్ననూ అది యోహాను 3:16 యొక్క అర్థమేమాత్రము మారదు.

**డా. దానియేలు బి వల్లాస్:** సరే. ఆ పదము చేయగలిగినందంతా కేవలము ఆ వచనమునకు మరియు పై వచనమునకు మధ్య సంబంధమును కలిపియుంచుతుంది. మరియు మనకు చెబుతున్న వ్యత్యాసములలో అధిక శాతము ఇలాంటి చిన్న కలిపి యుంచు పదముల సంబంధించినవిగానే ఉన్నవి. అవి

అర్థవంతమైన మరియు అనుకూలమైన వ్యత్యాసములు. ఆయన కాగా అన్నారా లేక మరియు అన్నారా? చూడండి, ఇటువంటి వ్యత్యాసములే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. ఇప్పుడు, ముగింపుగా ఆయన దగ్గర మీరేమి విన్నారో చెప్పండి?

**డా. డారెల్ బోక్:** మంచిది, నేనతని దగ్గర విన్నదేమంటే ఆయన వీటన్నిటినీ చెప్పి మరియు చేసిన తరువాత.... మరొక విషయము ఆయన ఒక్కడే చెబుతున్నది కావివి. కొన్ని శతాబ్దములుగా పాఠ్య విమర్శకులు స్పష్టముగా చెబుతున్న అంశములివే. ఇవన్నియూ చెప్పి చేసిన తరువాత ఏ సిద్ధాంతము, క్రైస్తవ విశ్వాసములకు చెందిన ఏ ముఖ్య సిద్ధాంతము కూడా ప్రభావితము చేయబడదు. ఒక ప్రత్యేకమైన వచనంలో నున్న వ్యత్యాసము వలన ఏదైనా ప్రత్యేక బోధ ఏమైనా ప్రభావితము చేయబడుతుందేమో మనము చర్చించ వలసి యుంటుంది కాని మొత్తము క్రైస్తవ విశ్వాసమును పరిగణనలోనికి తీసుకుంటే ఈ వ్యత్యాసములన్నిటివలన ఏ ప్రభావము లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. ఇది విమర్శ దగ్గరకు మనలను నడిపిస్తుందనుకుంటాను. ఈ వ్రాత ప్రతులలోని వ్యత్యాసములు యేసును గురించిన మన చారిత్రక అవగాహనను లేక ఏదో ఒక విషయములో క్రైస్తవ సిద్ధాంతములను ప్రభావితము చేయవలసి యుండవలసినది, ప్రభావితము చేసినవా?

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, ఈ ఆలోచనను కలిగించడానికి ఎహెర్మన్ ప్రయత్నించాడు కాని దానిని రుజువు చేయటానికి అవసరమైన వాటిని అతడు చూపలేక పోయాడు. కనుకనే ప్రజలు అతని పుస్తకమును చదివి, "ఓ దేవుడా, ఆకాశము పడిపోతుంది, ఇప్పుడు దేనిని విశ్వసించాలో నాకు అర్థము కావడములేదని" బాధపడే వ్యక్తివంటి సంకుచిత మనస్తత్వము కలవాడు అంటున్నారు. కాని మీరు రుజువులను చూచుట ప్రారంభిస్తే,ఈ అనుకూలమైన వ్యత్యాసములు క్రీస్తు దైవత్వమును ఇవి కాదనలేక పోయినవి, కన్యక జన్మమును కాదనలేక పోయినది, క్రీస్తు పునరుత్తానమును కాదనలేక పోయినవని మరు ఒప్పుకుంటారు. బైబిలు వేటిని ముఖ్యమైన సత్యములని, ప్రాముఖ్యమైన సత్యములని బోధించుచున్నవో వాటిని ఈ వ్రాత ప్రతులలోని వ్యత్యాసములు యేమాత్రమునూ మార్చలేక పోయినవి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. మనము ఈ విషయమును తరువాతి వారములో చెప్పనున్నాము, ఎందుకంటే మనమాయన చెప్పిన తరువాత ముఖ్య విషయమును తెలుసుకోవాలి. మరియు క్రైస్తవులలో అనేకులకునూ ఇటువంటి ప్రశ్నలు అనేకము ఉన్నవి. అవి ఉండకూడదు కాని ఉన్నవి.

ఎహెర్మన్, వ్యభిచారంలో పెట్టబడిన స్త్రీని గురించిన ఉదంతము అసలు బైబిలుకు సంబంధించినదే కాదని అంటున్నాడు. అతడు మార్కు సువార్త 12 అధ్యాయములో చివరి వచనాలు కూడా బైబిలు లోనివి కాదు అంటున్నాడు. త్రిత్వమును నిర్వచించుచున్న వచనమైన 1 యోహాను 5:7 కూడా బైబిలు లోనిది కాదంటున్నాడు. హెబ్రీ పత్రికలో యేసును గురించి వ్రాయబడిన విషయాలు, యేడ్చుట వంటివి, ఆయన సిలువలో మరణించుట, వాటితో పాటుగా సువార్తలలో కుష్టివ్యాది గలవానిని స్వస్థ పరచుట వంటివాటిని ప్రస్తావిస్తూ, ఆయన వారిపై జాలితో చేసినా లేక వారిపై కోపముతో చేసినా అనడుగుతున్నాడు. ఎహెర్మన్ వీటన్నిటినీ ఉదాహరణలుగా చెబుతున్నాడు, వీటిని వచ్చే వారం చర్చించనున్నాము ఇవన్నియూ పెద్ద తప్పిదము జరిగినది గొప్ప మార్పు జరిగినది అని చెప్పడానికి ఉదాహరణలుగా అతడంటున్నాడు. కొంతవరకు లేఖకులు ఉద్దేశ పూర్వకంగానే వీటిని చేర్చారు అంటున్నాడు. కనుక మీ దగ్గరున్న బైబిలును మీరు నమ్మలేరు అంటున్నాడు. అది తప్పు, అయితే అదెందుకు తప్పో మేము వచ్చే వారము కార్యక్రమంలో చెప్పనున్నాము. మీరు తప్పక చూస్తారని భావిస్తున్నాను.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత FREE John Ankerberg Show App download చెసుకొండి**

**“Pray to accept Jesus Christ” @ JAshow.orgను**

**Download చెసుకొండి**

**కాపీరైట్ 2015 ATRI.**